ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.21.09.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. జీఎస్టీ నూతన సంస్కరణలతో ఆత్మ నిర్భర్ భారత్ దిశగా దేశం మరో ముందడుగు వేస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. కృష్ణా నదీ జలాల్లో తెలంగాణ వాటాను సాధించి తీరుతామని, నదీ జలాల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

3. రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 30 వరకు ఈ వేడుకలు కొనసాగుతాయి.

4. రాగల 24 గంటల్లో తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

**ప్రధానమంత్రి జీఎస్టీ**

జీఎస్టీ నూతన సంస్కరణలతో ఆత్మ నిర్భర్ భారత్ దిశగా దేశం మరో ముందడుగు వేస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. రేపటి నుంచి జీఎస్టీ సంస్కరణలు అమలులోకి రానున్న నేపథ్యంలో ఆయన ఈరోజు సాయంత్రం జాతినుద్దేశించి ప్రసంగించారు. జీఎస్టీ శ్లాబు రేట్ల తగ్గింపు వల్ల, పేద, మధ్యతరగతి వారికి ఎంతో ఉపశమం లభిస్తుందని మోదీ అన్నారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల్లో పొదుపు శక్తితో పాటు పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుందని ఆయన అన్నారు.

**బైట్ ... మోదీ**

డెస్క్

**ఉత్తమ కుమార్ రెడ్డి**

కృష్ణా నదీ జలాల్లో తెలంగాణ వాటాను సాధించి తీరుతామని, నదీ జలాల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అన్నారు. ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపుదలకు రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకమని , రేపు ఢిల్లీ వెళ్లి ఆల్మట్టి డ్యాంపై తమ వాదనలను వినిపిస్తామని ఆయన అన్నారు. సూర్యాపేట జిల్లాలోని పాలకవీడు మండలంలో జవహర్ జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకం పనులను ఆయన ఈరోజు పరిశీలించారు. బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నిరుపయోగంగా మారిందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో విచారణ కొనసాగుతోందని, అది పూర్తైన తర్వాత చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు.

బైట్ ... ఉత్తమ్ కుమార్ రెడ్డి

డెస్క్

**ముఖ్యమంత్రి మేడారం**

సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ ఏర్పాట్లు, సన్నద్ధతకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక

నమూనాను ఆయన పరిశీలించారు. కాగా, ఈనెల 23న ముఖ్యమంత్రి మేడారంలో పర్యటిస్తారు. సమ్మక్క సారలమ్మ సన్నిధికి సంబంధించి రూపొందించిన అభి వృద్ధి ప్రణాళిక నమూనాలను గిరిజన పూజారులతో చర్చిస్తారు. మేడారంలో ఆలయ ఆవరణను మరింత విస్తరించాలని, గద్దెలను అక్కడే యథాతథంగా ఉంచి గిరిజన సంప్రదాయాలను అనుసరించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మేడారంలో గిరిజన సంప్రదాయం ఉట్టి పడేలా స్వాగత తోరణాలతో సహా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

**PN**

**హరీష్ రావు**

రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన తీవ్ర వర్షాల వల్ల ఇబ్బందులు పడిన వరద బాధితులకు సాయం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. సికింద్రాబాద్, రాంగోపాల్ పేట్ లోని వరద ముంపు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. వర్షాలు, వరదల వల్ల ప్రజలు గల్లంతైన పరిస్థితి ఏర్పడడానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఆయన ఆరోపించారు. వరద బాధితులకు ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

డెస్క్

**<u>బతుకమ్మ సంబరాలు</u>**

తెలంగాణ వ్యాప్తంగా నేటి నుంచి బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి. నేటి మహాలయ అమావాస్య నుంచి పది రోజుల పాటు ఈ వేడుకలు కొనసాగుతాయి. బతుకమ్మ సంబరాలకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసింది. జంట నగరాలలో బతుకమ్మల నిమజ్జనం కోసం జిహెచ్ఎంసి 364 బతుకమ్మ కుంటలు, తాత్కాలిక నీటి ట్యాంకులను సిద్ధంగా ఉంచారు.

ఈరోజు నుంచి సెప్టెంబర్ 30 వరకు జరిగే బతుకమ్మ ఉత్సవాలకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. రేపటి నుంచి దేవీ

నవరాత్రి వేడుకలు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో బాసర క్షేత్రాన్ని, సరస్వతీ దేవి ఆలయాన్ని సర్వాంగ శోభితంగా తీర్చిదిద్దినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

వరంగల్ చారిత్రాత్మక  వేయి స్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకలు ఈ సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి.

ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల్లో బతుకమ్మ వేడకుల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

డెస్క్/పిటిసి, నిర్మల్

**భట్టి విక్రమార్క**

రాణి రుద్రమ దేవి, చాకలి ఐలమ్మ వంటి  తెలంగాణ వీర వనితల  ఘనతను భావి తరాలకు తెలియజేయడానికి కళా మాధ్యమం ఎంతో ఉపకరిస్తుందని ఉప ముఖ్యమంత్రి భ ట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు  హన్మకొండలోని  కాళోజీ కళాక్షేత్రంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో  రెండు రోజుల  పాటు నిర్వహిస్తున్న కాకతీయ నృత్య నాటకో  త్సవాన్ని ఆయన ప్రారంభించారు.

పిటిసి, వరంగల్

**Seva Parv-9**

**సరళమైన పన్నులు:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ   సారధ్యంలోని కేంద్ర  ప్రభుత్వం సేవా-సుపరిపాలనే   స్ఫూర్తి మంత్రంగా దేశంలో పరివర్తన కోసం  విశేషంగా కృషి చేస్తోంది. సేవా పర్వ్ - సీరీస్ లో భాగంగా , మోదీ ప్రభుత్వం పన్ను ఉప శమనం, ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పంపిణీ చేస్తున్న తీరుపై ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగం ప్రత్యేక కధనాన్ని అందిస్తోంది.

**(Voice package)**

మధ్య తరగతి ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు నామమాత్రపు చర్యల కంటే గత 11 ఏళ్ళుగా ప్రభుత్వం ఎన్నోచర్యలు తీసుకుంది. ఆదాయపు పన్ను రేట్లను తగ్గించడం మొదలు పనుల చెల్లింపులను సరళతరం చేయడం వరకు చేపట్టిన చర్యలు ప్రజలు తమ సంపాదనలో ఎక్కువ మిగుల్చుకునేలా ప్రతి చర్యాడిహద పడింది. ఇటీవలి పన్ను సంస్కరణలు, ముఖ్యంగా ఈ ఆర్ధియక సంవత్సరం కేంద్ర బడ్జెట్లో , ప్రభుత్వం జాతీయ వృద్ధికి కేంద్ర బిందువుగా మధ్యతరగతికి ప్రాధాన్యం ఇచ్చింది. ఇంకో ముఖ్యమైన నిర్ణయం ఏమిటంటే , ఏటా 12 లక్షల రూపాయల వరకు ఆదాయం ఉన్నవారు , ప్రత్యేక ఆదాయాలపై తప్ప , ఎలాంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ విషయమై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదలు , మధ్యతరగతి వారికి ప్రభుత్వం పన్ను ఉపశమనాన్ని కల్పిస్తున్నట్లు ఒక సందేశంలో ప్రస్తావించారు.

**(S/B – PM BYTE)**

**https://youtube.com/shorts/YdLd1UaLNu8?si=Hb93DDNkxHP_MslK**

ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబాలకు సామాజిక భద్రతను పెంచటానికి మరో కీలక చర్యగా , కేంద్ర మంత్రివర్గం గత ఏడాది ఏకీకృత పింఛను పథకాన్ని ఆమోదించింది. దీనిలో , పదవీ విరమణకు ముందు 12 నెలల్లో తీసుకున్న సగటు ప్రాథమిక వేతనంలో 50 శాతం హామీ పింఛనును నిర్ధారిస్తుంది. ఇది కనీసం 25 ఏళ్ళు సేవలందించిన ఉద్యోగులకు వర్తిస్తుంది. ఈ పథకం దాదాపు 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుస్తుండి. వారి చేతుల్లో ఎక్కువ డబ్బును మిగిల్చటంతో పాటూ వృద్ధాప్యంలో భద్రతను హామీ ఇచ్చే పింఛను పథకాల వరకు, గత 11 ఏళ్ళుగా లక్షలాది మందికి ఉపశమనం కల్పించే ప్రయత్నం జరిగింది.

**--- MSl**

**మెట్రో రైలు – సమీక్ష**

మెట్రో మొదటి దశతో పాటు పాతనగరంలో మెట్రో రైలు ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని HMRL MD సర్ఫరాజ్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మెట్రో రైలు ప్రాజెక్టుల పురోగతిపై ఆయన ఈరోజు అధికారులతో సమీక్ష నిర్వహించారు.

డెస్క్

**వాతావరణం**

రాగల 24 గంటల్లో తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది.   వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అలాగే, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ సహా 13 జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షం కురవవచ్చని యెల్లో అలర్ట్ జారీ చేసింది.

డెస్క్

**<u>మైనారిటి ఫైనాన్స్ కార్పోరేషన్</u>**

మైనారిటి ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేస్తున్న యాదాద్రీ భువనగిరి జిల్లా మైనారిటి సంక్షేమ అధికారి సాహితి అన్నారు. మైనారిటి ఫైనాన్స్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మైనారిటి మహిళా యోజన, రేవంతన్న కా సహారా పేరుతో రెండు పథకాలు అమలులో ఉన్నాయని, వీటి ద్వారా మైనారిటి మహిళలకు, వివిధ మైనారిటి వర్గాలకు చెందిన యువతకు చిన్న వ్యాపారాల నిమిత్తం లక్ష రూపాయల గ్రాంట్ మంజూరు చేస్తామని, ఇందుకు సంబంధించి అక్టోబర్ 6 లోపు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు.
పిటిసి, యాదాద్రీ భువనగిరి